ప్రజాశక్తి
బుధవారం 3 సెప్టెంబర్ 2025 5
శ్రీ సత్యసాయి

విలేకరులతో మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

అమాత్యుల నోట.. అదుపుతప్పుతున్న మాట..!

◆ వివాదాస్పదంగా నేతల తీరు ◆ నోరుపారేసుకుంటున్న ప్రజాప్రతినిధులు ◆ విస్మయం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రజాసేవ చేస్తామంటూ ప్రజా జీవితంలోకి వచ్చిన నేతలు ప్రతి విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాల్సి ఉంటుంది. వారి ప్రతి మాటా ఎంతో విలువైనదిగా పరిగణిస్తారు. కాని జిల్లాలో కొంత మంది నేతల మాటలు అదుపు తప్పుతున్నాయన్నాయి. ఒకరి తర్వాత ఒకరు నోరుపారేసుకుంటూ అబాసుపాలవుతున్నారు. ఇటీవల ఒక సినిమా రిలీజ్ విషయంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాలో పెద్ద దుమారమే రేపాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ జూనియర్ ఎన్టీఆర్ సినిమా వార్-2 సినిమా విడుదల సమయంలో అదే పార్టీకి చెందిన ఒకరికి ఫోన్‌లో మాట్లాడిన ఆడియో లీక్ అయింది. అందులో జూనియర్ ఎన్టీర్ తల్లి గురించి చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అనంతపురం నగరంలో పెద్దఎత్తున నిరసన చేపట్టారు. అంతకు మునుపు హైదరాబాద్‌లోనూ ఆయన ఫ్యాన్స్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే వ్యాఖ్యలను తప్పుబట్టారు. ప్రతిపక్ష పార్టీలు కూడా ఆయన చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తరువాత పార్టీలోనూ చర్చ జరిగి అంతా సద్దుమణిగింది. దీనికంతటి కారణం ఆయన చేసిన వ్యాఖ్యలే కావడం గమనార్హం. ఒక నటుడి గురించి, కుటుంబ సభ్యుల గురించి మాట్లాడిన తీరును ప్రతి ఒక్కరూ తప్పుబట్టారు. తాజాగా ఎపి రైతుసంఘం నాయకులపై గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలు విమర్శలకు తావిస్తోంది. ఇందుకు సంబంధించిన ఆడియోలు లేకపోయినప్పటికీ నేతలు ఎమ్మెల్యే వారిని ఏ రకంగా మాట్లాడారన్నది వివరించారు. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో గ్రామాలకెళ్లిన నాయకులను ఏమి పని అడగటం, వెళ్లకపోతే వచ్చి తంతామని బెదిరింపులకు దిగడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా సంఘాలు ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తే ఈ రకంగా బెదిరింపులకు దిగడం విస్మయాన్ని కలిగిస్తోంది. ప్రజాప్రతినిధిగా సమస్యలను అందరి నుంచి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాల్సిందిపోయి. ఈ రకంగా సమస్యను వెలుగులోకి రానివ్వకుండానే అడ్డుకోవాలని ప్రయత్నించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. గతంలో గుమ్మనూరు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చకొస్తున్నాయి. మీడియాలో తమపై ఏదైనా కథనం వస్తే రైలు పట్టాలపై పడుకోబెడతామని రెవెన్యూ అధికారుల సమక్షంలో బాహాటంగానే బెదిరింపులకు దిగారు. దీనిపైనా విమర్శలొచ్చినా పార్టీ అధినాయకత్వం పెద్దగా సీరియస్‌గా తీసకోలేదన్న విమర్శ ఉంది. ఈ రకంగా నేతలు మాటల తీరు ఉన్నా అదుపు చేసే వారు లేరా అన్న ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది. ప్రస్తుతం జిల్లాలో ఈ ఇద్దరు నేతలు మాట తీరు పెద్ద చర్చనీయాంశమై అయింది.

భూస్వాధీనంతో రైతులకు నష్టం

ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

సోలార్ ప్రాజెక్టుల పేరుతో సాగు భూములను తీసుకోవడం ద్వారా దానిపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గుత్తి మండలం బేతాపల్లి గ్రామంలో సోలార్ కోసం తీసుకున్న భూములను రైతుసంఘం నాయకులు మంగళవారం పరిశీలించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, జిల్లా నాయకులు దస్తగిరి, ఈశ్వర రెడ్డి, కెవిపిఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున తదితరులు ఆ ప్రాంతంలో పర్యటించి రైతులతో మాట్లాడారు. అనంతరం గుత్తి పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎపి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బేతాపల్లి గ్రామంలో 17వేల ఎకరాల భూముల సేకరణకు సోలార్ ప్రాజెక్టు సిద్ధమైందన్నారు. సోలార్ ప్రాజెక్టు కోసం జరుగుతున్న భూసేకరణతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎకరాకు రూ.20వేలు లీజు ఇస్తామన్న సోలార్ సంస్థ ప్రస్తుతం రూ.30వేలు ఇస్తామని ప్రచారం చేసుకుటోందన్నారు. గతంలో సోలార్ ప్రాజెక్టులు నిర్మించిన ప్రాంతాల్లో ఏ ఒక్కరికీ ఉద్యోగం వచ్చిన దాఖలాలు లేవన్నారు. సోలార్ కంపెనీలు భూమి కొనుగోలుకు పెడుతున్న నియమ నిబంధనలు రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. 30 ఏళ్ల లీజు ఒప్పందంతో రైతు దీర్ఘకాలంలో భూమి మీద హక్కు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రైతుల ద్వారా భూములు తీసుకున్న సోలార్ కంపెనీ ఆ భూములను బ్యాంకులో తాకట్టు పెట్టి పెద్ద మొత్తంలో రుణం తీసుకుని, బ్యాంకుకు తిరిగి ఆ రుణం చెల్లించకపోతే భూమిపై రైతు హక్కు కోల్పోతాడన్నారు. రైతుకు సోలార్ కంపెనీకి వివాదం వస్తే కోర్టుకు వెళ్లాలంటే సోలార్ కంపెనీ కార్పొరేట్ సిటీలో ఉండే కోర్టులోనే కేసు వేసే నిబంధన ఉందని ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం భూములు లీజుకు తీసుకునే అంశాన్ని పున:పరిశీలించాలన్నారు. లీజు ఒప్పందం 10 ఏళ్లు దాటకుండా ఉండాలన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు కౌలు 30 శాతం అదనంగా కలిపి ఇవ్వాలన్నారు. రైతుకు వ్యతిరేకమైన షరతులన్నింటినీ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, మహిళ సంఘం మండల కార్యదర్శి ఎన్.రేణుకమ్మ, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యకాసం మండల కార్యదర్శి ఎం.మల్లేష్, అధ్యక్షులు చందు, నారాయణ స్వామి పాల్గొన్నారు.

'అరగంటలో పోకపోతే తంతా'..!
◆ నోరుపారేసుకున్న గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

వార్త మెయిన్‌లో

డా॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డికి నివాళి

మాజీ ముఖ్యమంత్రి డా॥వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ విగ్రహాల వద్ద వైసిపి మాజీ ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలు నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ చేసిన సంక్షేమ పాలనను గుర్తు చేసుకున్నారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమాలనూ నిర్వహించారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్ తదితర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని నాయకులు కొనియాడారు. ఉమ్మడి రాష్ట్ర ప్రజలు రాజశేఖర్‌రెడ్డి పాలనను ఎప్పటికీ మరువరన్నారు.

పుట్టపర్తిలో వైఎస్ఆర్‌కు నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పనే లక్ష్యం

కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్జాంగ్‌లీ

భవన నిర్మాణాలకు భూమి పూజ చేస్తున్న కియా ప్రతినిధులు

ప్రజాశక్తి-పరిగి

మండల పరిధిలోని కోడిగెనహళ్లిలోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో 300 మందికి పైగా విద్యార్థులకు అవసరమయ్యే భోజన శానిటేషన్ సౌకర్యాలు లభించే భవన నిర్మాణానికి కియా ప్రతినిధులు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కబ్జాంగ్ లీ మాట్లాడుతూ సమాజ సాధికారత, యువత అభివృద్ధికి కియా ఇండియా తోడ్పాటు అందించేలా ముందుకెళ్తోందన్నారు. అందులో భాగంగా కోడిగెనహళ్లిలో రెండు పాఠశాల భవన నిర్మాణ పనులను ప్రారంభించామన్నారు. ఆర్టీసీలో కియా ఇండియా ప్రారంభించిన హెవీ మోటార్ వెహికల్ హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం ద్వారా 352 మంది నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కోడిగెనహళ్లిలో కియా ఇండియా చేపట్టిన కార్యక్రమాలు విద్య, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు.

పవన్‌కళ్యాణ్ జన్మదిన వేడుకలు

ధర్మవరంలో కేక్ కట్ చేస్తున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పలు ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. మహిళలకు చీరలు పంచిపెట్టారు.

కాలువ లేక రోడ్డుపై పారుతున్న మురుగునీరు

రోడ్డు వేశారు.. కాలువ మరిచారు..!

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన సీసీ రోడ్డును ఇటీవల వేశారు. రోడ్డు అయితే వేశారు గానీ మురుగనీరు వెళ్లేందుకు కాలువ వేయలేదు. దీంతో మురుగునీరంతా నివాసాల ముందు ప్రవహిస్తోంది. రోడ్డు వేయకముందు కాలువ ఉండేదని, నూతన సీసీ రోడ్డు ఏర్పాటు చేసినప్పుడు కాలువను పూడ్చేశారని స్థానికులు చెబుతున్నారు. మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో తీవ్ర దుర్వాసన వస్తోందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కాలువ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు సత్యసాయి చిత్రపటాలు అందజేత

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయి శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సాయి ఆరంభం నిర్వాహకుడు తొట్ల గంగాధర్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణలు సత్యసాయిబాబా చిత్రపటాలను ప్రభుత్వ కార్యాలయాలకు మంగళవారం అందజేశారు. ఆర్డీవో, తహశీల్దార్, పోలీస్ స్టేషన్లు, ఎంపీడీవో, మున్సిపాల్టీ, విద్యుత్ కార్యాలయం, సచివాలయాలకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది నవంబర్‌లో బాబా శతజయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్న శుభ సందర్భంగా అన్ని కార్యాలయాల్లో బాబా చిత్రపటాలు ఉండాలన్న ఉద్దేశంతో వీటిని అందిచామన్నారు. పుట్టపర్తిలోన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వీటిని అందజేస్తామని తెలిపారు.

ఆర్డీవోకు బాబా చిత్రపటాన్ని అందిస్తున్న నాయకులు

ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహిద్దాం

డీఎస్పీ వికె.మహేష్

ప్రజాశక్తి-హిందూపురం

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూపురం పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని డీఎస్పీ వికె.మహేష్ కోరారు. నిమజ్జనం సందర్భంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన సేవా సంఘాలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మంగళవారం తన కార్యాలయంలో ఇందుకు సంబంధించి సిఐలు రాజగోపాల్ నాయుడు, ఆంజనేయులుతో కలిసి మార్గదర్శకాలు చేశారు. 4వ తేదీ నిర్వహించే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని హిందూపురంలో ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి 11 గంటలలోపు గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించాలని సూచించారు. ఉదయం 10గంటల నుంచి ఔటర్ రింగ్ రోడ్డు ఉన్న ఆటోనగర్, చోళ సముద్రం క్రాస్, సేవామందిరం వద్ద ఫోర్ వీలర్స్, హెవీ వెహికల్స్ వచ్చేందుకు అనుమతులు ఉండవని తెలిపారు. రహమత్ పుర, కంచి కామాక్షి కళ్యాణమండపం వద్ద కూడా ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్నారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా ఫొటోలు తీసి పట్టణ సిఐలు, ఎస్ఐలు, తనకు కూడా పంపవచ్చని తెలిపారు. నిమజ్జన సమయాల్లో ఎక్కడైనా గొడవలు, అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విలేకరులతో మాట్లాడుతున్న డీఎస్పీ వికె.మహేష్

దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన సబ్సిడీ పథకానికి వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా బ్యాంక్ అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బ్యాంక్ మేనేజర్లకు సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ తన ఛాంబర్‌లో లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్‌తో కలిసి పట్టణ వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ మేనేజర్లతో పిఎం సూర్య ఘర్ యోజన పథకంపై సమీక్షించారు. బ్యాంక్ అధికారులు సిబిల్ లేనిదే ఎటువంటి రుణాలూ మంజూరు చేయలేమని తేల్చి చెప్పారు. దీనిపై కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ హిందూపురం పురపాలక సంఘంలో దాదాపు 44వేల గృహాలు ఉన్నాయని, ఇందులో కనీసం 20వేల గృహాలపైన ప్రధానమంత్రి సూర్య యోజన సబ్సిడీ పథకం కింద సోలార్ ప్యానల్‌లను అమర్చాల్సి ఉందన్నారు. సూర్యఘర్ యోజనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చే బ్యాంకుకు తామూ అదే రీతిలో ప్రాధన్యత ఇస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను ఆ బ్యాంకుల్లో ఖాతా ప్రారంభించి నిలువ చేస్తామన్నారు. ఈ సమావేశంలో సాయి మిత్ర ఎండి ఓబులేశు, మెప్మా సిఎం గంగులయ్య, వివిధ బ్యాంకులు మేనేజర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంకు సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ మల్లికార్జున

పట్టణంలోని బెంగళూరు రోడ్డు, పట్టుగుళ్ల మార్కెట్ రోడ్డులో ఉన్న బ్యాంకుల వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉందని, అక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఆయా బ్యాంకుల అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ మల్లికార్జున సూచించారు. ఆయా బ్యాంకుల భవనాల యజమానులతో చర్చించుకుని సెల్లార్‌లో పార్కింగ్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల నిర్వహణకు సరిపడే భవనాలు పట్టణంలో లభించకపోతే పురపాలక శాఖ తరపున నూతనంగా నిర్మాణం చేసిన మార్కెట్, వాణిజ్య సముదాయ భవనంలోని మొదటి అంతస్తులు బ్యాంకుల నిర్వహణకు ఇస్తామన్నారు. ట్రాఫిక్ సమస్య ఇదేవిధంగానే ఉంటే శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

రైతుల పొలాలకు దారి.!

ప్రజాశక్తి-పెనుకొండ

షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిని తహశీల్దార్ స్వాతి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి వేసిన కంచెను మండల సర్వేయర్ శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్‌లు, గ్రామ రెవెన్యూ అధికారి, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్ శిల్ప సమక్షంలో ప్రభుత్వ భూమి హద్దులను గుర్తించి సరిహద్దు రాళ్లను నాటారు. ప్రభుత్వ భూమి చుట్టూ సుమారు 300 మీటర్లు పొడవున సిమెంటు దిమ్మెలకు ముళ్ల తీగల కంచెను తొలగించారు. రైతుల పొలాలకు వెళ్లే దారికి అడ్డుగా వేసిన కంచెను తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ స్వాతి మాట్లాడుతూ పెనుకొండ మండలం వాసుదేవపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనెంబర్ 25లో 10.24 ఎకరాలు రాళ్ల గుట్ట ఉందన్నారు. అందులో విస్తీర్ణం 7.50 ఎకరాలు షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ఆక్రమించి కంచె వేశారని తెలిపారు. వాసుదేవపురం గ్రామ పొలం కొందరు రైతుల పొలాలకు వెళ్లే దారిని షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ దురాక్రమణ చేసి కంచెను వేశారని, దీనిని తొలగించి పొలాలకు దారి చూపాలని రైతులు ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పరిశీలించి ఐదు రోజుల క్రితం షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్‌కు నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకునేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని లిఖిత పూర్వకంగా చెప్పారన్నారు. ఈ నేపథ్యంలో కంచెను తొలగించినట్లు చెప్పారు. దారి కేటాయింపుపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ స్వాధీనంలో ఉన్న 3 ఎకరాల ప్రభుత్వ నీటి కుంటను సైతం స్వాధీనం చేసుకుని రైతులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.

దారికి అడ్డుగా వేసిన కంచె తొలగింపు

కంచెను తొలగింపజేస్తున్న తహశీల్దార్ స్వాతి

ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ ఛైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం 41 మందికి రూ.35 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని 41 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com

సోమశేఖర్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్‌కు సన్మానం

ప్రజాశక్తి గోరంట్ల

మండలంలోని పుల్లేరు గ్రామానికి చెందిన టిడిపి మండల మాజీ కన్వీనర్ సోమశేఖర్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎంపికయ్యారు. ఈనేపథ్యంలో మంగళవారం నాడు ఆయన నివాసంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయన్ను సన్మానించారు ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ప్రభుత్వాసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-ముదిగుబ్బ

ముదిగుబ్బ మండల పరిధిలోని మొలకవేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి కె.ఫైరోజా బేగం మంగళవారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఆశ డేలో పాల్గొని వారితో మాట్లాడారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు అధికం అయ్యే అవకాశాల ఉన్న నేపథ్యంలో వాటి నియంత్రణకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డా౹౹గాయత్రి, ఎంపిహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, పిహెచ్ఎన్‌టి మంజుల, ఎంపిహెచ్ఎస్ అలివేలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలుగా మారుదాం

ప్రజాశక్తి-బుక్కపట్నం

రక్తదానం చేసి ప్రతి ఒక్కరూ ప్రాణదాతలుగా మారుదామని జనసేన పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం నాడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన యువ నాయకులు తోట అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో పెద్ద ఎత్తున యువత పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి శ్రీనివాసులు, సంజీవ రాయుడు, జయరాం, రాయల్ రమణ మహేష్, మన్సూర్, లోకేష్, శివ, గణేష్ పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే, జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. పోషకాహారం, జాతీయ నేత్రదానం, క్షయ వ్యాధిపై అవగాహన ఉంటుందన్నారు. నేత్రదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా౹౹అరుణ్ కుమార్, డిపిహెచ్ఎన్ వీరమ్మ, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప, సిహెచ్ఓ రాజశేఖర్, సూపర్‌వైజర్స్ అశ్వర్థ నారాయణ, గౌరమ్మ, టిబి సూపర్‌వైజర్స్ బాషా, ఎరుకలప్ప పాల్గొన్నారు.

ఆశాడేలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు

IN THE COURT OF THE PRL.DISTRICT JUDGE, ANANTHAPURAMU
E.P. No. 808/2024 in A.C.P. (CNICA-FIVE-STAR) No: 144/2023

Between:
M/S. Five Star Business Finance Limited, Chennai Represented by its Authorized Signatory, G.Giddaiah, Kurnool
...Petitioner/ D.HR

V/S

J.Dr 1.S.Mahaboob Basha S/O S.Ameer Saab, business, D.No. 10-300-18, Jardamanu Street, Kadiri, Anantapur District, Now at Sri Sathyasai District.
J.Dr 2.B.Reshma W/O S.Mahaboob Basha, D.No.10-300-18, Jardamanu Street, Kadiri, Anantapur District, Now at Sri Sathyasai District
...Respondants /J.DRS

వేలం ప్రకటన
అర్జీదారుడు ఇ.పి. మొత్తమును రాబట్టుటకు J.Drsకు సంబంధించిన ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చి యున్నారు. వేలములో పాల్గొనదలచినవారు 22-09-2025వ తేది ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలములో పాల్గొనవచ్చును.

SCHEDULE
The property is situated in RD Hindupur and SRD of Kadiri, within the fields of Kadiri (Rural)Jamiya Masjid Back Side- Kanchukota-1#1 to 539 Area, Anantapur District, Now Sri Sathyasai District,
Sy.No:385/2, House No.10-300/18, Ward No.10, Extent,61.11 Sq. yards, Built 275 Sq.Feet Boundaries: East by: Road, West by:Alisab House, North by: Alisab House and South by: Teacher Hasan Sab House.Measurments: East-West: 22 feet and Noth-South: 25 feetTotally measuring-61.11 Sq yards.
DHr Value Rs.3,80,000/-
Ameen value, Rs:15,00,000/-

(By Order of the Court)
M.SURESH KUMAR,
Advocate, Ananthapuramu.
Cell:9441168233

కదిరిలో వైభవంగా గణేష్ శోభాయాత్ర

ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట - ఉత్సాహంగా పాల్గొన్న యువత

ప్రజాశక్తి-కదిరి టౌన్

వినాయక చవితిని పురస్కరించుకుని కదిరి పట్టణంలో కొలువుదీరిని వినాయక ప్రతిమలను నిమజ్జనానికి తరలించారు. మంగళవారం నాడు పట్టణంలో వైభంగా శోభాయాత్రను నిర్వహించారు. ఖాద్రీ నారసింహుని ఆలయం వద్ద నెలకొల్పిన వినాయక విగ్రహానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కదిరి రైల్వేస్టేషన్ వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లిన ఈ విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్.పార్థసారథి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్ని విగ్రహాలు అక్కడి నుంచి శోభయాత్రగా నిమజ్జనానికి తరలివెళ్లాయి. రైల్వే స్టేషన్ నుంచి మొదలైన యాత్ర ఇందిరాగాంధీ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, వేమారెడ్డి కూడలి మీదుగా టవర్ క్లాక్, కోనేరు కూడలి, హిందూపూర్ రోడ్డు మీదుగా కొత్త బైపాస్ రోడ్‌లోని నిమజ్జనం ప్రాంతం వెంకటప్పకుంట వరకు

వినాయక విగ్రహాన్ని లాగుతున్న ఎమ్మెల్యే కందికుంట

సాగింది. గణేష్ శోభాయాత్రను తిలకించేందుకు పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే కందికుంట స్వయంగా వినాయకుని రథం ట్రాక్టర్ నడుపుతూ ఉత్సాహపరిచారు. శోభాయాత్రలో కేరళ నుంచి విచ్చేసిన వాయిద్య కళాకారుల బందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఎస్పీ వి.రత్న ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ

నిమజ్జనంలో యువకుల నృత్యాలు

శివనారాయణ స్వామి ఆధ్వర్యంలో ముగ్గురు డీఎస్పీలు, 10 మంది సీఐలు, 500 మంది పోలీసులుతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేస్తున్న సమయంలో వర్షం కురుస్తున్నా యువత శోభాయాత్రను సంతోషంగా కొనసాగిస్తూ ముందుకు సాగారు.

కదిరి పట్టణంలో జరుగుతున్న గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఎస్పీ వి.రత్న స్వయంగా పర్యవేక్షించారు. ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశాలను పరిశీలించారు. తేరు బజారు, మసీదు ప్రాంతాలలో పర్యటించారు. శోభయాత్ర జరిగే ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లు నిమజ్జనం పాయింట్లను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

విద్యాధికారులకు సన్మాన ఉపాధ్యాయుల ఎంపిక జాబితాను అదిఒస్తున్న జయచంద్రారెడ్డి

7న ఉపాధ్యాయులకు పురస్కారాలు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ఈ నెల 7వ తేదీన ఆత్మీయ ట్రస్ట్ ఆధ్వర్యంలో యుటిఎఫ్ ధర్మవరం డివిజన్ సహకారంతో ఉపాధ్యాయులకు పురస్కారాలు అందిస్తున్నట్లు ఆత్మీయ ట్రస్ట్ ఛైర్మన్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రామకృష్ణ నాయక్ తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా ప్రభుత్వ విద్యారంగంలో విశేష కృషి చేస్తున్న 66 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందిస్తున్నట్లు చెప్పారు. సత్కారానికి ఎంపికైనఉపాధ్యాయుల వివరాలను ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్‌లకు అందిచామన్నారు. ఈ నెల 7వ తేదీ ఆదివారం ధర్మవరం పట్టణం ఎన్జీవో హోంలో పురస్కారాల అందజేత కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జయచంద్రారెడ్డి, రామకృష్ణ నాయక్, ఆంజనేయులు, లక్ష్మయ్య, అమర్ నారాయణరెడ్డి, మేరీ వర కుమారి, నాగేంద్రమ్మ. డా౹౹రామకృష్ణ, హరికృష్ణ, బి.రామాంజనేయులు, హెచ్.రామాంజనేయులు, సాయి గణేష్, నాగిరెడ్డి, వెంకట కిషోర్, బాలుగొండ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-రొద్దం

స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మండల పరిధిలోని బూచెర్ల గ్రామానికి చెందిన ఎన్నికైన రెడ్డివారి మంజునాథ్ ఎన్నికయ్యారు. ఈయనతో పాటు టిడిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నారాయణ ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు వారిద్దరిని మంగళవారం బూచర్ల గ్రామంలో సన్మానించారు. వీరికి పదవులు ఇచ్చిన మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కన్వీనర్ హెచ్. నాగరాజు, కో కన్వీనర్ మల్లేష్, నీటి సంఘం అధ్యక్షులు శంకర్, డీలర్ చంద్రమౌళి, మండల కళాకారుల కార్యదర్శి నరసింహులు, బూత్ ఇన్‌ఛార్జి హనుమయ్య, విద్యా కమిటీ ఛైర్మన్ కదిరన్న, మాజీ విద్య కమిటీ ఛైర్మన్ నల్లప్ప గారి నరసింహులు, కురుబ శ్రీనివాసులు, కురుబ అశ్వర్థప్ప, రాచూరు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.



రెడ్డివారి మంజునాథ్‌ను అభినందిస్తున్న బూచెర్ల గ్రామ టిడిపి నాయకులు

సమస్యల పరిష్కారంలో కూటమి విఫలం

విశాఖ ఉక్కును ప్రయివేటుపరం కానివ్వం -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విలేకరులతో మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి-హిందూపురం

ఆచరణ సాధ్యం కాని హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రయివేటీకరణ ఆశయానికి అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పచెబుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికే కొన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం కాగా అదే బాటలో ప్రభుత్వ యూనివర్సిటీలో సిబ్బందిని కుదిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రయివేటు పరం కాకుండా ప్రజలతో కలిసి అడ్డుకుంటామన్నారు. అందులో భాగంగా ఈ నెల 4న విశాఖ పట్టణంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా, కార్మిక సంఘాలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు పోరాటాలకు సన్నద్ధం అవుతామన్నారు. ఈ సమావేశంలో కనిశెట్టి పల్లి వినోద్ కుమార్, డి.బాబు, చలపతి, శివప్ప పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్‌కు నివాళి

పుట్టపర్తి అర్బన్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వైసిపీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించి వైఎస్సార్ బడుగు బలహీన వర్గాల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ రవి నాయక్, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, మాజీ కన్వీనర్లు గంగాధర్, రంగారెడ్డి, కౌన్సిలర్లు చెరువు భాస్కర్ రెడ్డి, నారాయణరెడ్డి, నాయకులు నారప రెడ్డి, సాయి లీల, నాగిరెడ్డి పాల్గొన్నారు.

హిందూపురం : వైసిపి పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా పరిగి బస్టాండ్‌లో ఉన్న వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి మహిళా ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి, హిందూపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ బలరామిరెడ్డి పాల్గొన్నారు. రూరల్ మండలంలో వైసిపి నాయకులు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : పట్టణంలో వైసిపి నాయకులు వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ కూడలిలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలని వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా

హిందూపురంలో వైసిపి నాయకుల నివాళి

అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మున్సిపల్ వింగ్ ప్రధాన కార్యదర్శి చందమూరి నారాయణ రెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మాసపల్లి సాయికుమార్, చౌడప్ప, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయనకు వైసిపి నాయకులు నివాళులు అర్పించారు. వైసిపి మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు బాబా ఖాన్, వెంకట్ రెడ్డి నజీర్ రఫీ ఆదిమూర్తి, నరసింహారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు: వైఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సర్కిల్లో నిర్వహించారు. వైసిపి నాయకులు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీరెడ్డి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీపీ పర్వీన్‌బాను, షామీర్ బాషా, గోవిందు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్సార్ చిత్రపటానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ ప్రెసిడెంట్ షరాజ్ యోగానంద ఆచారి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ కరీంసాబ్, సర్పంచి చల్లా కరుణాకర్ నాయుడు, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, బండి వీరనారప్ప, బోయ సాంబ, బిల్లే సూరి పాల్గొన్నారు.

అగళి : మండల కేంద్రంలోని రాశేఖర్ విగ్రహానికి వైసిపి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మాజీ కన్వీనర్ మహేంద్ర ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

గుడిబండ : వైసిపి సమన్వయకర్త ఈరలక్కప్ప, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతారాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్‌తో పాటు ఆ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కొత్తచెరువు: మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీపీ గాయత్రి రెడ్డి, రాధా నాగరాజు, బేల్దారి యల్లప్ప, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు నారాయణ, ఉప సర్పంచి యుగంధర్, నాయకులు రఘునాథరెడ్డి, కృష్ణారెడ్డి, బళ్లారి బాబు, భాస్కర, వెంకట రాముడు, మల్లెల నాగరాజు, హనుమంతు రెడ్డి, రఫీ, గంగులప్ప పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM
O.P.NO: 1/2024

Between:
The Official Receiver, Ananthapuramu, representing the General body of Creditors in I.P.No. 21/2021. **...Petitioner**

AND

Mangala Mangamma and another
...Respondents

NOTICE TO THE RESPONDANT NO:2
R2: Dasari Ramulamma W/O D.Narasimhulu,, D.No:3-30,Peddachigullarevu Village, Bathalapalli Mandal, Ananthapuramu District.
పై నెంబరు కేసులో 2 వ Respondent అయిన మీ హాజరు నిమిత్తము 09-09-2025వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of the Court)
S.Sudharshan Reddy,
Advocate, Ananthapuramu

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE DHARMAVARAM
I.P.NO: 14/2021

Between:
G.Ramesh Naidu **...Petitioner**

AND

Akkim kullayappa and Others **...Respondents**

NOTICE TO THE RESPONDANT NO:29
R29: Bommineni Basaiah, S/o Bomineni Naidu, Hindu, aged about 50 years, residing at D/No. 12-3-28, Pothukunta Village, Dharmavaram Rural, Sri Sathya Sai Dist.
పై నెంబరు కేసులో Respondent అయిన మీ హాజరు నిమిత్తము 11-09-2025 వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By Order of the Court)
G.Peddanna,
Advocate, Anantapuramu,
D.Abdul Sab,
Advocate, Dharmavaram,

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-రొద్దం

మండలం లోని గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కురుబ క్రిష్టప్ప(55) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న హిందూపురం ఎంపి బికె.పార్థసారథి అల్లుడు శశిభూషణ్ వారి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వేణు గోపాల్, ఈమామ్, సూరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న శశిభూషణ్

ప్రమాదవశాత్తు రైతు మృతి

ప్రజాశక్తి-బుక్కపట్నం

ప్రమాదవశాస్తు రాళ్లగుట్టపై నుంచి జారిపడి రైతు మృతి చెందిన సంఘటన రాసింపల్లి గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... గూనిపల్లి గ్రామానికి చెందిన రైతు గుంజే సుబ్రహ్మణ్యం(34) రాసింపల్లి గ్రామ సమీపంలోని ఊర గట్టు వద్దగల తన పొలానికి హిటాచి సహాయంతో దారి చేయించేందుకు వెళ్లాడు. ఈ సమయంలో రాళ్ల గుట్టపైన కూర్చొన్నాడు. పనులు జరుగుతున్న సమయంలో అనుకోకుండా రాళ్లు జారిపడి కృష్ణమూర్తిపై పడ్డాయి. తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మతి చెందాడు. మృతిని భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

క్రీడా సామగ్రి అందిస్తున్న శ్యాంసుందర్

ప్రజాశక్తి-హిందూపురం

లేపాక్షి మండలం చోళసముద్రం ప్రాథమిక పాఠశాలకు శ్యాంసుందర్ మంగళవారం విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్‌కు వీటిని అందించారు. శ్యాంసుందర్ సేవా కార్యక్రమాలను ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. ఉత్తమ విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలను అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, సునీత, నాగ కల్పన, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి రూ.20 వేలు విరాళం

ప్రజాశక్తి-గుడిబండ

మండల పరిధిలోని కెజిఎన్.పాలెం గ్రామానికి చెందిన పిహెచ్.శేఖర్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఆ గ్రామంలో ఉన్న మారెమ్మ గుడి దేవాలయ నిర్మాణానికి తనవంతుగా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యనిర్వాహక సభ్యులు చిరునాగ్, కిరణ్, శివరాజ్, మధు, మల్లేష్, లోకేష్, సిద్దేష్ పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ చౌదరి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-కొత్తచెరువు

విద్యార్థికి ఆర్థికసాయం అందిస్తున్న డా౹౹పివి.రాంప్రసాద్

కొత్తచెరువు మాజీ ఎంపీపీ చౌదరి ప్రజలకు చేసిన సేవలు మరవలేనివని సిరి హాస్పిటల్ అధినేత డాక్టర్ పివి.రాంప్రసాద్ తెలిపారు. ఆయన తండ్రి ప్రథమ వర్ధంతి వేడుకలను కొత్తచెరువులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌదరి రెండుసార్లు కొత్తచెరువు ఎంపీపీగా పనిచేసి పలు అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. అనంతరం అన్నదానం, వస్త్రాధానం నిర్వహించారు. పేద విద్యార్థుల విద్యాసహాయం నిమిత్తం ఒక్కొక్కరికి రూ.5వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పివి.ప్రసాద్, శ్రీదేవి, సాలమ్మ గారి శివ, నిషా రహమద్ సుబ్రమణ్యం పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ

ఓడీసీలో చీరలు పంపిణీ చేస్తున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి ఓబుళదేవర చెరువు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జనసేన మండల ప్రధాన కార్యదర్శి కొండ బోయిన సతీష్ సొంత ఖర్చులతో కొండకమార్ల పంచాయతీ గ్రామ సచివాలయంలో దాదాపు 20 మంది పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్ హాజరై కేక్ కట్ చేశారు. డబురువారి పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గంగరాజు, పి.బాబ్జాన్, షాను, వెంకీ, శివ, శీనా, బాబు, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ జాకీర్, జయచంద్ర రెడ్డి, గంగాద్రి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని జనసేన ఆధ్వర్యంలో పారిశుధ్య మహిళా కార్మికులకు చీరలను మంగళవారం పంపిణీ చేశారు. హిందూపురం జనసేన ఇన్‌ఛార్జ్ ఆకుల ఉమేష్, టీడీపీ, బీజేపీ నాయకులు ఇందులో పాల్గొని చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్, ఎల్ఐసి రమణ, లక్ష్మణమూర్తి, అంజి పాల్గొన్నారు.

ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

పుట్టపర్తి క్రైమ్: ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకలను జనసేన నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని హనుమాన్ సర్కిల్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అబూ ఆధర్వంలో జరిగిన కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమంతో పాటు రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్ లక్ష్మణ్, చింత దామోదర్, షామీర్, ఆంజనేయులు, జనసేన కరుణాకర్, బిజెపి నుంచి కళ్యాణ్, రామాంజనేయులు పాల్గొన్నారు. ఎనుములపల్లి అన్న క్యాంటీన్ వద్ద నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథులుగా శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి 56 కేజీల భారీ కేకును కట్ చేశారు. అనంతరం అన్నా క్యాంటీన్లో ప్రజలకు భోజనాలు వడ్డించారు.

ధర్మవరం రూరల్: జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కొత్తపేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని భారీ కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిండెంట్ తో కలిసి రోగులకు బ్రెడ్లు పండ్లని పంపిణీ చేశారు. బిసి.మల్లన్న, జుటూరు వెంకీ మిత్ర బందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ముఖ్య అధితిగా చిలకం మధుసూదన రెడ్డి పాల్గొని రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. .

తాడిమర్రి : మండలంలోని పిన్నదరి గ్రామంలో జనసేన పార్టీ నాయకులు రంగనాయకులు, దూది జయరామాంజనేయులు యర్రమల మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులకు సన్మానం చేసి కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి అశ్వర్థ, గోపాల్, శ్రీనివాసులు, శ్రీకాంత్, రాజు రామచంద్ర, రంగారెడ్డి, రమణ పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని సచివాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గ్రీన్ అంబాసిడర్‌కు జనసేన నాయకులు దుస్తులు పంపిణీ చేశారు. సేవామందిర్‌లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి య కేక్ కట్ చేశారు. పరిగి రెయిన్ బో పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి శివ, మండల కన్వీనర్ సురేష్, పరిగి అశ్వర్థ పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని కోట ఆంజినేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రేడ్లు అందించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్నదానం చేశారు. మరువపల్లి, రాంపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇన్‌ఛార్జి ఈడిగ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శ్రీదేవి, శబరిస్, బంగారం, రాజేష్ హరినాయక్, హనుమంతు, బద్రి మంజు పాల్గొన్నారు.

హిందూపురం : పట్టణంలో జనసైనికులు రక్తదాన శిబిరం, అన్నదానం నిర్వహించారు. నిరుపేదలకు బియ్యం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి ఆకుల ఉమేష్, బాలయ్య వ్యక్తి గత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, ఆదర్శ్ కుమార్ పాల్గొన్నారు.